నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023
PEDDAPALLI
పేజీలు : 12
PAGES

- ఎవరు కావాలో ప్రజలే ఆలోచించాలి
- మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి
- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- బంజేరుపల్లి, పెర్కపల్లి, లంబాడీతండా (కే) గ్రామాల్లో ఆశీర్వాద సభలు
- బతుకమ్మలతో ఘన స్వాగతం పలికిన మహిళలు

.. 12లో

## మేలు చేసిన బీఆర్ఎస్సా? మోసం చేసిన కాంగ్రెస్సా?



ధర్మారం: బంజేరుపల్లి గ్రామంలో జరిగిన ప్రజా ఆశీర్వాద యాత్రలో మంత్రి ఈశ్వర్‌కు బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు





# సభలు సక్సెస్.. సకలజనం జోష్

భరోసానింపిన అధినేత కేసీఆర్

- ప్రజా ఆశీర్వాద సభలకు అశేష జనవాహిని
- ఉర్రూతలూగించిన ముఖ్యమంత్రి ప్రసంగం
- కాంగ్రెస్ మోసాలను కండ్లకుకట్టిన సీఎం
- ఓటు హక్కు వినియోగంపై సందేశం
- ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసిన స్పీచ్
- ప్రజల నుంచి విశేష స్పందన
- గులాబీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు
- సభలు సక్సెస్‌తో శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం
- మళ్లీ బీఆర్ఎస్ వస్తుందనే గెలుపు ధీమా

..11లో

మంథని, పెద్దపల్లి 'ప్రజా ఆశీర్వాద సభ'లు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. మంగళవారం రెండు చోట్లా అంచనాలకు మించి జనం రావడంతో విజయోత్సవ సభలను తలపించాయి. అధినేత కేసీఆర్ తనదైన శైలిలో ప్రసంగించడం, ఓటు హక్కు విలువపై దిశానిర్దేశం చేయడం, కాంగ్రెస్ యాభై ఎనిమిదేండ్ల పాలనను ఎండగట్టడం, స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని కండ్ల ముందుంచడం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. కాంగ్రెసోళ్లు 24గంటల కరెంట్, రైతుబంధు, ధరణి వద్దంటున్నారని, అవి కొనసాగించాలా..? వద్దా..? అని అడిగిన ప్రశ్నలకు కావాలని సమాధానం ఇస్తూనే.. ఇంకా బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటామని ప్రజానీకం స్పష్టం చేసింది. మంథనిలో బీసీ బిడ్డను గెలిపిస్తే వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తామని, పెద్దపల్లిలో దాసరి మనోహర్ రెడ్డిని దీవిస్తే ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే అడిగినవన్నీ చేస్తామన్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలపై చేతులు పైకెత్తి సంపూర్ణ విశ్వాసం ప్రకటించింది. మొత్తంగా సభలు విజయవంతం కావడం, అధినేత భరోసానివ్వడం, ప్రజల నుంచి కూడా విశేష స్పందన రావడంతో గులాబీ శ్రేణులు ఆనందంలోమునిగిపోయాయి. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

- కరీంనగర్, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ)
పెద్దపల్లి (నమస్తే తెలంగాణ)

.. 12లో

.. 12లో

## మంథనిలో పుట్ట మధు నామినేషన్



మంథనిలోని ఆర్వో హనుమానాయక్‌కు నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న పుట్ట మధూకర్

మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ బుధవారం సాదాసీదాగా నామినేషన్ దాఖలు చేశారు. భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కుల శ్రీహర్షిణి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, బీఆర్ఎస్ సీనియర్ నేత మాదాడీ శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది శశి భూషణ్‌కాచేతో కలిసి మంథనిలోని రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్వో హనుమాన్‌నాయక్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు.

-మంథని, నవంబర్ 8

## ప్రజలే నా కుటుంబ సభ్యులు

- అభివృద్ధి, సంక్షేమమే నా ఎజెండా
- ఈ మట్టిలో పుట్టిన బిడ్డను..మాటకు కట్టుబడి ఉంటా
- ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి
- మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- భూపాలపల్లి జడ్పీ, మంథని బల్దియా చైర్‌పర్సన్లు శ్రీహర్షిణీ, శైలజతో కలిసి నామినేషన్ దాఖలు

.. 12లో

## బీఆర్ఎస్‌లోకి వైఎస్సార్‌టీపీ ముఖ్యనేత




జమ్మిబాబుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి కేటీఆర్

వైఎస్సార్‌టీపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి జిమ్మిబాబు ఆ పార్టీని వీడారు. బుధవారం హైదరబాద్‌లోని ప్రగతి భవన్‌లో రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గులాబీ పార్టీలోకి చేరారు. ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమాత్యుడు మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఆ పార్టీ నాయకులు కౌశిక హరి, కౌటం బాబు, గోపు ఐలయ్య ఉన్నారు.

-గోదావరిఖని, నవంబర్ 8

## కారు జోరుకు ప్రతిపక్షాలు బేజారు

- అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించండి • పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో బీజేపీ నేతల చేరిక
- గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన దాసరి



పెద్దపల్లి: గులాబీ కండువా కప్పుతున్న పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

.. 12లో

## బ్యాంకర్లు సహకరించాలి

- ఖాతాల్లో లావాదేవీలపై దృష్టిపెట్టాలి
- పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్

## ఆటో డ్రైవర్ కంటి చికిత్సకు మంత్రి కొప్పుల భరోసా

.. 8లో